అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే అయ్యయ్యో జేబులు ఖాళీ ఆయెనే ॥

అయ్యయ్యోఈఈ ఉన్నది కాస్తా ఊడింది సర్వమంగళం పాడింది ॥ఉన్నది కాస్తా॥

పెళ్ళాం మెళ్ళో నగలతో సహా తిరుక్షవరమై పోయింది ॥ అయ్యయ్యో॥

ఆ మహామహా నల మహారాజుకే తప్పలేదు భాయీ ఓటమి తప్పలేదు భాయీ

మరి నువ్ చెప్పలేదు భాయీ అది నా తప్పుకాదు భాయీ

తెలివితక్కువగ చీట్లపేకలో దెబ్బతింటివోయీ బాబూ నిబ్బరించవోయీ ॥ అయ్యయ్యో ॥

నిలువుదోపిడీ దేవుడికిచ్చిన ఫలితం దక్కేదీ ఎంతో పుణ్యం దక్కేదీ గోవిందా....గోవింద ॥నిలువుదోపిడీ॥

చక్కెరపొంగలి చిక్కేదీ ఎలక్షన్లలో ఖర్చుబెడితే యమ్మెల్యే దక్కేదీ మనకూ అంతటి లక్కేదీ ॥ అయ్యయ్యో॥

గెలుపూ ఓటమి దైవాధీనం చెయ్యి తిరగవచ్చూ మళ్ళీ ఆడిగెల్వ వచ్చూ ఇంకా పెట్టుబడెవడిచ్చూ

ఇల్లూ కుదవబెట్టవచ్చు ఛాన్సు తగిలితే యీ దెబ్బకు మన కరువు తీరవచ్చూ

పోతే...అనుభవమ్ము వచ్చూ చివరకు జోలె కట్టవచ్చూ ॥ అయ్యయ్యో॥

www.teluguLyrics.org



Contributed By: Satyam Changavalli